# బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం

-వివరాలు వెల్లడించిన ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు



4వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

ఆదివారం 12, మే 2024 — 8 పేజీలు

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు.. క్రాస్ ఓటింగ్ భయం



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** రాజకీయంగా చైతన్యవంతమైన ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలు రాజకీయ పరిశీలకులకు సైతం అంతుచిక్కని విధంగా ఉన్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు మరో రెండు రోజుల్లో జరుగనున్న పోలింగ్‌లో భారీ స్థాయిలో ఓట్లు క్రాస్ అయ్యేలా పరిస్థితులు కనిపిస్తుండటంతో అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల ముఖ్య నేతలు క్రాస్ ఓటింగ్ భయంతో తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లోనూ మిత్రపక్షమైన టీడీపీ ఈ ఎన్నికల సాక్షిగా మూడు గ్రూపులుగా చీలిపోయింది. తలో పార్టీకి మద్దతిస్తూ విచిత్ర పొత్తులకు తెరలేపారు. ఎవరెటు వెళుతున్నారో తెలియక టీడీపీ క్యాడర్ అయోమయంలో పడింది.

**మూడు గ్రూపులుగా చీలిన మిత్రపక్షం టీడీపీ**

- కులాల వారీగా క్రాస్ అవుతున్న ఓట్లు
- డబ్బే ప్రధానంగా మారుతున్న సమీకరణలు
- ఖమ్మం పార్లమెంటు పరిధిలో వింత వైఖరి

5వ పేజీలో...







2వ పేజీలో...

# కేసీఆర్‌ది పదవీ వ్యామోహం

- మా సర్కార్‌ను కూలుస్తానంటావా...?
- ఈ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెడతారు జాగ్రత్తా
- బీఆర్ఎస్, బీజేపి ఒక తాను ముక్కలే
- ఈ సారి కేంద్రంలో బీజేపి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది
- హిందువుల తాళిబొట్లు ముస్లింలకు ఇస్తామంటూ దుష్ప్రచారం
- కాంగ్రెస్ మత రాజకీయాలు చేయదు - సెక్యులర్ నినాదం
- జైల్లో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు బీజేపీతో కేసీఆర్ లాలూచీ
- నామాను కేంద్ర మంత్రిని ఎలా చేస్తావు..?
- రాహుల్‌గాంధీని ప్రధాని చేసుకుందాం... రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం : మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ది పదవీ వ్యామోహం అని, ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించినా ఇంకా బుద్ది రాలేదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపి వేర్వేరు కాదని, ఆ రెండు

# ష్..గప్‌చుప్



- రేపే పోలింగ్... ప్రచారానికి తెర
- రెండు రోజుల పాటు మద్యంషాపులు బంద్
- పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న పోలింగ్ సిబ్బంది
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

2, 6వ పేజీలో...

SSC -2024

సంచలనాల బ్రాండ్... సక్సెస్‌లో గ్రాండ్... త్రివేణి

71 Students — GPA 10/10 Achieved

| GPA విశ్లేషణ | GPA 10/10 సాధించిన వారు | GPA>9.8/10 సాధించిన వారు | GPA>9.7/10 సాధించిన వారు | GPA>9/10 సాధించిన వారు | Maths 'A' Grades సాధించిన వారు | Science 'A' Grades సాధించిన వారు | Social 'A' Grades సాధించిన వారు |
|---|---|---|---|---|---|---|---|
| | 71 | 149 | 227 | 538 | 642 | 732 | 789 |

JEE MAIN - 2024లో విజేతలుగా నిలిచిన త్రివేణి IIT ఇంపాక్ట్ ఫౌండేషన్ విద్యార్థులు

Percentile 99.59 VOMA NEHA 240310457162 (KMM)
Percentile 99.50 M JASWANTH 240310249841 (CHN)
Percentile 99.36 V. PUNEETH 240310276053 (KGM)
Above 90 Percentile Students 26

Triveni® TALENT SCHOOLS
IIT & NEET Foundation

PE - PROGRAM (Physical Education for Fitness Improvement)
IIT IGNITE PROGRAM (To prepare for all professional entrance tests)
AC CLASS ROOMS FOR PRE-PRIMARY

• KOTHAGUDEM - Ph: 8367411666, 9063256044
• KHAMMAM - Ph: 88855 66627 / 28 • PALVANCHA - Ph: 92480 86667
• SATTUPALLI: - Ph: 846501 1666 ★ BHADRACHALAM - Ph: 92467 77728

Hostel facility for Boys & Girls at Khammam & Kothagudem

KOTHAGUDEM • KHAMMAM • HYDERABAD

అభినందనలతో... కృష్ణవేణి కాలేజి IIT & Medical Academy

# కేసీఆర్‌ది పదవీ వ్యామోహం

### (మొదటి పేజీ తరువాయి..)

పార్టీలూ ఒక తాను ముక్కలేనని విమర్శించారు. ఎన్నికల ప్రచారి చివరి రోజైన శనివారం కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, మిత్రపక్ష పార్టీల నాయకులతో కలిసి కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్వాకంతోనే నేడు రాష్ట్రంలో నీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. కేసీఆర్ నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే మాట్లాడతరాని చెప్పారు. ఆయన హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు, ఆ ప్రభుత్వ కాలంలోనే కుంగిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పగటిపూటేమో బీజేపీపై విమర్శలు చేస్తూ రాత్రి అయ్యాక ఆ పార్టీ పెద్దలతో కూర్చొని మంతనాలు జరుపుతారని తెలిపారు. నిరుద్యోగుల బాధ, రైతుల కష్టాలు, మహిళల ఆవేదన ఎప్పుడూ పట్టించుకోలేదని తెలిపారు. గత ఆసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఘోరంగా ఓడిపోయి, సొంత నియోజకవర్గంలో కూడా గెలవలేక ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యాడని అన్నారు. ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు కర్ర ఎర్రగా కాల్చి వాత పెట్టడం ఖాయమని విమర్శించారు.

**– పదివేల పుస్తకాలు చదివింరంట – ఆసెంబ్లీ కేమో రాడంట –**

1000 కోట్లు ఖర్చు పెట్టి జాతీయ పార్టీ కోసం దుబారా చేశాడని, ఇక్కడి ప్రజల సొమ్మును పట్టుకెళ్లి పొరుగు రాష్ట్రాల్లో ప్రచార ఆర్భాటంతో వృదా చేశాడని మంత్రి పొంగులేటి అన్నారు. పదివేలు పుస్తకాలు చదివినా... అని గొప్పలు చెప్పుకునే ఓ మేధావి... ఆసెంబ్లీకి ఎందుకు రావు అని ప్రశ్నించారు. స్వయాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించినా... తుంటి విరిగిందని సాకు చెబుతూ హైదరాబాద్‌లో తన ఇంటి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసెంబ్లీకి రాలేదు కానీ... బస్సు యాత్ర పేరిట కర్ర పట్టుకుని జిల్లాలు దాటి ఎలా తిరుగుతున్నావని విమర్శించారు. నల్గొండ, ఖమ్మం మీటింగ్‌లకు రావడానికి తొంటి నొప్పిరాలేదా దొరా...? అని ప్రశ్నించారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తానంటూ వాగారని, ప్రజా ప్రభుత్వాన్ని టచ్ కూడా చేయలేరని పొంగులేటి అన్నారు.

**– కాళేశ్వరంపై నోరు మెదపడు –**

కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే ఎవరూ కట్టలేరని కేసీఆర్ గొప్పలు చెప్పాడని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీటలు వారి కుంగిపోయిందని ఆ ప్రాజెక్టులో నీరు కిందికి లీక్ అయిపోతుంటే కనీసం స్పందించలేదని మంత్రి పొంగులేటి అన్నారు. లక్షలాది మంది రైతుల పంటలు ఎండిపోతున్నా వారి తప్పులకు ప్రజలకు ఎక్కడ క్షమాపణ చెప్పాల్సి వస్తోందోనని, కాంగ్రెస్ వచ్చింది తాగునీటి కష్టాలు వచ్చాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను వృథా చేయడమే కాదు.. కృష్ణా జలాలను పొరుగు రాష్ట్రం ఆంధ్రాకు మళ్లించి మన రైతులను గోస పెట్టాడని తెలిపారు. ఆ నిందను కప్పి పుచ్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై నెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సు యాత్రలో కాళేశ్వరం, కుంగిన మేడిగడ్డ బ్యారేజ్‌కి ఆరు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా దానిని పరిశీలించే ధైర్యం చేయలేదని విమర్శించారు.

**జైల్లో ఉన్న బిడ్డను, దోచుకున్న ఆస్తులను కాపాడుకునేందుకు బీజేపీతో చీకటి ఒప్పందం**

ఖమ్మం పర్యటనకు వచ్చి నామాను గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేస్తానని అన్నాడని, బీజేపీతో వారి బంధం బయటపెట్టుకున్నాడని మంత్రి పొంగులేటి తెలిపారు. నామాకు ఇక్కడ డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. మీ జాతీయ పార్టీ ఏమైంది చంద్రశేఖర రావూ...? అంటూ ప్రశ్నించారు. 540 స్థానాల్లో అభ్యర్థుల నిలబెట్టే దమ్ము ఆయనకు లేదని, తమ ఇండియా కూటమిలో కనీసం వేలు కూడా పెట్టనివ్వమని హెచ్చరించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కొని జైల్లో ఉన్న తన బిడ్డను కాపాడుకునేందుకు, ధరణి ఆసరాగా హైదరాబాద్ చుట్టు పక్కల దోచుకున్న వందల ఎకరాలు, ప్రాజెక్టుల ద్వారా దాచుకున్న వందల కోట్లను కాపాడుకునేందుకు బీజేపి పెద్దలతో రాత్రిపూట చీకటి ఒప్పందం చేసుకుంటున్నారని విమర్శించారు.

**– హిందువుల మంగళసూత్రాలు తెంచి ముస్లింలకు ఇస్తారని దుష్ప్రచారం –**

ప్రజాస్వామ్యం ప్రమాదకరపరిస్థితిలో ఉందని, ఈ సారి గనుక మోదీ పొరపాటున వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తారని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీజేపి పెద్దలు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల తాళిబొట్లు తెంచి ముస్లిం, క్రైస్తవ మహిళలకు ఇస్తారని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాముల వారి పేరిట కూడా రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. బీజేపీని ప్రజలు నమ్మొద్దని, త్యాగాల కుటుంబమైన రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని అన్నారు. బీజేపి లాగా మనకు మత రాజకీయాలు తెలియదని, మన మతం కాంగ్రెస్ మతం అని, ప్రజలందరి సంక్షేమం కోరే సెక్యులర్ మతం అని పొంగులేటి అన్నారు. ఇండియా కూటమి ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని రాహుల్ తల్చుకుంటే గతంలోని రెండుసార్లు ప్రధాని అయ్యేవారిని, ఈ సారి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని, ఇక్కడ మన రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

**–4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుందాం...**

ఈ మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 4,00,5000 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకుందామని, ఎన్నికలకోడ్ ముగిశాక తాను, మంత్రులు స్వయంగా భూమి పూజ కార్యక్రమాలకు హాజరవుతారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఏ పల్లెలో కూడా ఇల్లు, ఇంటి స్థలం లేని పేదవారు లేకుండా కాంగ్రెస్ పరిపాలన ఉంటుందని అభయమిచ్చారు.



## 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:



జిల్లాలో జరిగే లోక్‌సభ సాధారణ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రిటర్నింగ్ అధికారి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్ జి కోల్టేతో కలిసి ఆన్‌లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడద దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 5 ఆసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 1459 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. 3వ దశ ర్యాండమైజేషన్‌లో పోలింగ్ కేంద్రాలవారిగా పోలింగ్ బృందాలను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో ఉన్న 86 లోకేషన్లలో ఉన్న 209 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు 157 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామని ఆయన అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏఆర్ఓలు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవోఅరుణ, ఎన్ఐసి కో ఆర్డినేటర్ రాం ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో 2391మందితో బందోబస్తు

క్రైం ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:



ఖమ్మం లోక్‌సభ స్థానానికి ఈనెల 13 తేదిన జరగనున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో 2391 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని కేటాయించినట్లు జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ శనివారం ప్రకటించారు. ఈ మేరకు 6 కంపెనీల కేంద్ర బలగాలు 17సెక్షన్‌లో తెలం గాణ స్టేట్ స్పెషల్ ఫోర్సు 20 ప్రత్యేక బృందాలు పని చేస్తాయని తెలిపారు.

# సైలెంట్ ప్లీజ్...! రేపే పోలింగ్...!!

**ప్రచారానికి తెర**

**రెండు రోజుల పాటు మద్యంషాపులు బంద్**

**పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న పోలింగ్ సిబ్బంది**

**40వేల ఓటర్ల సిప్పులు రిటర్న్**

**విలేకర్ల సమావేశంలో జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి గౌతమ్**

ఖమ్మం ప్రభాతవార్త:

ఎన్నికల ఘడియ రానే వచ్చింది. రేపు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఖమ్మం లోక్‌సభ స్థానానికి ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధమైంది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ప్రచారానికి తెరపడింది. మరో కొన్ని గంటల వ్యవదిలోనే ఎన్నికలు జరగనున్నాయి. వీటికి సంబంధించిన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి నూతన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమీషన్ పోలింగ్ సమయం ఒక గంట పొడిగించిందని ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఓటు వేయవచ్చని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 ఆసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 1896 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 ఆసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 16లక్షల 31వేల 39మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 7లక్షల 87వేల 160 మంది పురుషులు, 8లక్షల 43వేల749 మంది స్త్రీలు, 130 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారన్నారు. 30,389 మంది దివ్యాంగులు 10,318 మంది సీనియర్ సిటిజన్స్ ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7ఆసెంబ్లీ సెగ్మెంట్లలో 27ఎఫ్ఎస్టీ, 21ఎస్ఎస్టీ, 31ఎంసిసి బృందాలు, 203 మంది సెక్టార్ అధికారులు, 6 రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు, వీటికి అదనంగా 5ఎఫ్ఎస్టీ టీములు శుక్ర వారం నుండి నిఘాకు ఉంచినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పిం చడం జరిగిందని, వారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుతో ఓటింగ్ కొరకు పోలింగ్ కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇట్టి రవాణా సౌకర్యానికి సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఇప్పటికే



15వేల మంది దరఖాస్తు చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ రోజున సెక్టార్ అధికారులతో పాటు పోలీస్ ఎస్కార్డ్‌తో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం జరుగుతుందని, అలాగే సెక్టార్ ఆఫీసర్ల వద్ద 2చొప్పున రిజర్వు ఈవిఎం యంత్రాలను అందుబాటులో ఉంచినట్లు, ఎక్కడైనా సమస్య వస్తే రిజర్వు ఈవిఎం యంత్రాలను వాడడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం పాలేరు ఆసెంబ్లీ సెగ్మెంటులకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, మధిర ఆసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి మధిరలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో, వైరా ఆసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలలో సత్తుపల్లి ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి సత్తుపల్లిలోని జ్యోతి నిలయం హైస్కూల్‌లో కొత్తగూడెం ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అశ్వారావుపేట ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో ఈవిఎం స్ట్రాంగ్‌రూములు ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 98శాతం స్లిప్పులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారని, పంపిణీ కాక మిగిలిన వాటిని ఎస్ఎస్‌డి జాబితా తయారు చేసి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు అందజేయడం జరిగిందన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో భాగంగా హోమ్ ఓటింగ్ సంబంధించి 2728 మంది ఓటు వేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 86లక్షల 26వేల రూపాయల విలువ గల బహుమతులు, రూ.3కోట్ల 47లక్షల 31వేల నగదు, రూ.ఒక కోటి 6లక్షల 40వేల విలువ గల లిక్కర్ రూ.24లక్షల 39వేల విలువ గల గంజాయి సీజ్ చేయడం జరిగిందన్నారు. సీ విజిల్, 1950 ద్వారా వచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వచ్చే ఫిర్యాదులను పరిశీలిస్తామని ఆయన అన్నారు. పోలింగ్‌కు 48గంటల ముందు సైలెన్స్ పిరియడ్‌గా పరిగణించి ప్రచార కార్యక్రమాలపై లౌడ్ స్పీకర్లపై నిషేదం ఉంటుందని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు డ్రైడేగా ప్రకటించడం జరిగిందని 11వ తేది సాయంత్రం 6.00గంటల నుండి 13వ తేది పోలింగ్ పూర్తయ్యేంత వరకు వైన్స్‌పాప్స్, బార్లు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదిన పోలింగ్ పార్టీలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి అన్నిరకాల మెటీరియల్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. యువ ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వేసవి ఎండల దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, త్రాగునీటి సదుపాయం టాయిలెట్స్, మెడికల్ కిట్ ఓర్ఎస్ఎస్ ప్యాకెట్స్ తదితర వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో అర్హత కల్గిన ప్రతి ఒక్కరు తమ ఓటు వేయాలని ఓటింగ్ శాతం పెరగడంలో సహకరించాలని మీడియా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన అన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శనివారం సాయంత్రం 6గంటల నుంచి సోమవారం పోలింగ్ ముగిసే వరకు వైన్స్ బార్‌లు మూసివేయుటకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. బల్క్ ఎస్ఎంఎస్‌లు దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాకు సంబంధించి 1459 పోలింగ్ కేంద్రాలకు గాను 209 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 86 లోకేషన్లలో ఉన్నట్లు, ఈ కేంద్రాలలో సెంట్రల్ ఆర్మ్ రిజర్వు ఫోర్సు నియమించామన్నారు. కొత్తవారు, బయట వారు జిల్లాలో ఉంటే పంపిస్తామన్నారు. పోలింగ్‌కు 48గంటల ముందు సెలెన్స్ పిరియడ్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఈ సందర్భంగా గోదాములు, ఫంక్షన్‌హాల్స్, రిసార్ట్స్, పామ్‌హౌజ్‌లు తదితర చోట్ల నిఘా టీమలు రైడ్స్ జరుపుతాయని, ప్రైవేట్ పార్టీలకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రాలకు సెల్‌ఫోన్లు అనుమతి లేదని ఆయన తెలిపారు. 2391 మంది పోలీసులు, 6 కంపెనీల సిఐపిఎఫ్ బలగాలు బందోబస్తు విధుల్లో ఉంటాయన్నారు. 20 ప్రత్యేక టీములను శాంతి భద్రతల, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు తక్షణ చర్యలకు ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని, అందరూ సహకరించాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్స్ పార్టీ రాజీనామా





**సత్తుపల్లి, మే 11, ప్రభాతవార్త:**

పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడుతోపాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనుండటంతో ఆ పార్టీకి సత్తుపల్లిలో బిగ్‌షాక్ తలినట్లే . అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆపార్టీలో ఒక వెలుగు వెలిగిన ఈ నాయకులు ఇప్పుడు ఆ పార్టీ నుండి వైతొలగడంతో ఆ పార్టీకి భారీ గండిపడినట్లయింది. సత్తుపల్లి ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడు తుమ్మూరు కృష్ణారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్దమయ్యారు. అలాగే సత్తుపల్లి మున్సిపాలిటీలో నాల్గవ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 15వ వార్డు కౌన్సిలర్ వేముపల్లి పుష్పవతి, 2వ వార్డు కౌన్సిలర్ దేవులపల్లి ప్రవీణ్‌లు పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్దమయ్యారు. ఇటీవల కూడా మరో ఇద్దరు కౌన్సిలర్లు 10వ వార్డు కౌన్సిలర్ కంటె నాగలక్ష్మీ, 12వ వార్డు కౌన్సిలర్ ఎండి. సలీమా ఖాతూన్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు ఆ పార్టీకి రాజీనామా చేయడం జరిగింది. వీరంతా గత అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం అంతా తామై వీరు తీవ్రంగా కృషి చేయడం జరిగింది. ఆ పార్టీలో వీరు తిరుగులేని నాయకులుగా పట్టణంలో, గ్రామాల్లో చెలామణయ్యారు. ఒక మాటలో చెప్పాలంటే వీరితోనే పార్టీ కార్యకలాపాలు గతంలో నడిచాయి. ఇంత పేరుగలిగిన ఈ నాయకులు ఈ పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం వల్ల తీరని లోటు ఏర్పడటమే కాకుండా పట్టణంలో మరియు గ్రామాల్లో సైతం వీరి ప్రభావం చాలా వరకు చూపుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆపార్టీకి రాజీనామా చేసిన వారంతా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, జిల్లా నాయకులు డా. మట్టా దయానంద్ ఆధ్వర్యంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వారి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సన్నద్దమవుతున్నట్లు పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. 13న జరగనున్న ఎన్నికల్లో రఘురామరెడ్డి గెలుపు కోసం తామంతా కలిసి పని చేస్తామని పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి రాష్టంలో సురక్షిత పాలన అందిస్తున్న ఆయన ప్రభుత్వానికే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీలో మొత్తం కౌన్సిలర్స్ సంఖ్య 23 కాగా, ఇప్పటి వరకు కాంగ్రెస్‌పార్టీ ఖాతాలో 9 మంది కౌన్సిలర్లు జమయ్యారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌పపార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి పాలకవర్గం కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వీరందరికీ కాంగ్రెస్ అధిష్టానం స్వాగతం పలుకుతుండటంతో రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ గణనీయంగా బలపడుతుంది.

## విద్యుద్ఘాతానికి ఏడు పాడి గేదెలు మృతి

**సత్తుపల్లి, మే 11, ప్రభాతవార్త:**

మేతకోసం వెళ్లి విద్యుద్ఘాతానికి గురై ఏడు పాడి గేదెలు మృత్యువాత పడిన సంఘటన యాతాలకుంట గ్రామంలో శనివారం జరిగింది. మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం, గాలిదుమ్ము ప్రభావంగా 11కేవి వైర్లు తెగి మేతకు వెళ్లిన పాడి గేదెలపై పడటంతో మృత్యువాతకు గురైనట్లు బాధిత రైతులు తెలిపారు. పల్లె ఎల్లయ్యకు చెందిన రెండు పాడి గేదెలు, దోరేపల్లి శ్రీనుకు చెందిన 5 పాడిగేదెలు ఇంటి నుండి మేతకు వెళ్లి రాత్రైనా రాకపోయేసరికి శనివారం ఉదయం వెతకడానికి వెళ్లగా, 11 కేవి వైర్లు తెగి వాటి పై పడటంతో అవి మృతి చెందినట్లు గుర్తించారు. ఒకొక్క గేదె విలువ మార్కెట్ ధర ప్రకారం రూ. 70 వేల నుండి 1 లక్ష వరకు ఉందని, దాదాపు ఇద్దరు బాధితుల పాడి గేదల విలువ రూ. 7 లక్షలు ఉంటుందని పేర్కొంటున్నారు. పాడిగేదెలు మృత్యువాత పడటంతో రైతులు జీర్ణించుకోలేక లబోదిబోమంటున్నారు. తమకు జరిగిన ఈ అన్యాయానికి విద్యుత్‌శాఖ అధికారులు చొరవ చూపి న్యాయం చేయాలని బాధిత రైతులు ఎల్లయ్య, శ్రీనులు కోరుతున్నారు. పాడి గేదెలు మృతి చెందినవిషయం విద్యుత్‌శాఖ డివిజన్ ఇంజనీర్ ఎల్. రాములు దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లగా తమ సిబ్బందిని పంపించి పరిశీలన చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని డీఈ రాములు తెలిపారు.

## ఇంటర్‌లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానం



**కల్లూరు, మే 11, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామర్ కల్లూరు పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో స్టేట్ ర్యాంక్ సాధించిన ఇరువురు విద్యార్థులను సన్మానించారు. ఎస్‌కె. సన (435/440 బైపిసి), కె. గోవర్ధన్ 467/470 ఎంపిసి) స్టేట్ సెకండ్ ర్యాంకులు సాధించగా వీరికి ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ ఎస్‌కె. జానిమియా, వైస్ చైర్మెన్ పసుమర్తి చందర్‌రావులు శాలువాలు కప్పి సత్కరించి రూ. 10 వేలు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్. రంజిత్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కేశవరావు, పాఠశాల హెచ్‌ఎం ఇందిరా, ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చెక్ ఫోస్ట్ వద్ద మద్యం పట్టివేత

**కారేపల్లి, మే 11, ప్రభాతవార్త :**

కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ ఫోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి వ్యక్తి ద్విచక్ర వాహనంపై అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. చెక్ ఫోస్ట్ ఇన్‌చార్జీ అధికారి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ క్వాలిటీ కంట్రోల్ ఏఈ కె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. సుమారు రూ. 4వేలు విలువ చేసే 32క్వార్టర్ సీసాలను పట్టుకొని ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మీకి స్వాధీనం చేసినట్లు ఏఈ కె శ్రీకాంత్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కారేపల్లి, మే 11, ప్రభాతవార్త :**



క్షణాల వ్యవధిలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ మెకానిక్ కుటుంబంలో తీవ్ర విషదం మిగిల్చింది. గుడికి వెళ్ళోస్తానని ఇంటి దగ్గర చెప్పిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే జరిగిన ప్రమాద సంఘటన ఈ ప్రాంత వాసులను దిగ్భ్రాంతికి గురి చేసింది . ప్రత్యక్ష సాక్షుల. కథనం ప్రకారం కారేపల్లి క్రాస్ రోడ్లు కు చెందిన చింతల లక్ష్మి (34) వస్తున్న మోటార్ సైకిల్ కారేపల్లి నుంచి క్రాస్ రోడ్ వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో మోటార్ సైకిల్ పై నుండి మహిళ క్రింద పడిపోయింది ఆ సమయంలో వెనుక నుండి వస్తున్న ట్రాక్టర్ మహిళ పై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం బాధిత మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పోందుతూ మృతి చెందినట్లు డాక్టర్ సురేష్ తెలిపారు. లక్ష్మికి జితేంద్ర సాయి వరుణ్ సాయి ఇరువురు కుమారులు ఉన్నారు. సాయిబాబా వార్షికోత్సవాలకు హాజరయ్యోందుకు ఇంటి వద్ద నుండి బయలుదేరారు. మృతి చెందిన మహిళకు ఇద్దరు పిల్లలు ఉన్నారు .రాజేంద్రప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా వార్షికోత్సవ ం

**కారేపల్లి, మే 11,, ప్రభాతవార్త :**



శ్రీ సమర్త సద్గురు సాయినాధ స్వామి వారి ఆలయంలో 2రోజులుగా జరుగుతున్న సాయినాధుని 25వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం సాయినాధ భక్త మండలి ఆధ్వర్యంలో లక్షపత్రి పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలతో సాయినాథ ఆలయం సాయి నామంతో మారుమ్రోగింది. ఉదయం కాగడ హరితో మొదలై శ్రీ గణపతి దత్తాత్రేయ, సీతారాయాంజనేయ సహిత, శ్రీ సమర్ద సద్గురు సాయినాథ స్వామి అష్టోత్తర శత కలశార్చన, అష్టోత్తర శత కళాశాభిషేకం, లక్ష పుస్పార్చన, లక్షపత్రి పూజ, ఓం సాయి, హనుమాన్ చాలీసా పారాయణ, మంతప హోమంలు, నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేది స్వస్తి, వంట కార్యక్రమాలు ఆలయ పూజారి నాగసాయిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నాం అన్నప్రసద వితరణ అనంతరం సాయంత్రం 5గంటలకు స్వామి వారి ఊరేగింపు (గ్రామోత్సవం)లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని ఆ సాయినాధుని కరుణాకటాక్షాలు పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సాయినాధ భక్త మండలి కోరారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## భగవద్గీత పారాయణంలో గుంటుపల్లి పద్మకు గోల్డ్ మెడల్

**తల్లాడ, మే 11, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తల్లాడకు చెందిన గుంటుపల్లి వెంకటేశ్వరరావు సతీమణి గుంటుపల్లి పద్మకు భగవద్గీత పారాయణంలో గోల్డ్ మెడల్ వరించింది. కర్ణాటక రాష్టం మైసూర్‌లోని గణపతి సచ్చిదానంద దత్తపీఠం ఆశ్రమం వారు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన భగవద్గీత పారాయణం ఆన్‌లైన్ టెలిగ్రామ్ ప్రోగ్రాం పోటీల నిర్వహణలో 18 అధ్యయాలు కళ్ళు మూసుకుని ఏ అధ్యయం అడిగినా దారాళముగా భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్తముతో చెప్పడంతో ఆమెకు గోల్డ్ మెడల్ వరించడం పట్ల పలువురు ఆమెను అభినందించారు.

## జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన మంత్రి తుమ్మల



**తల్లాడ, మే 11, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన స్వగ్రామంలో పరామర్శించారు. జక్కంపూడి కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా శుక్రవారం వైద్య చికిత్సల అనంతరం బిల్లుపాడు రాగా పరామర్శించి, డాక్టర్లు ఇచ్చిన రిపోర్ట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి ప్రస్తుతం ప్రతి రోగానికి వైద్యం అందుబాటులోకి వచ్చిందని, డాక్టర్లు ఇచ్చిన నివేదికను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న కాంగ్రెస్ నాయకులతో పార్లమెంట్ ఎన్నికకు 24 గంటలే గడువు ఉందని, అభ్యర్ధి విజయంలో తల్లాడ మండలం కీలకంగా ఉండాలని కోరినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో నాయకులు దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, కాపా సుధాకర్, దీవెల కృష్ణయ్య, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, దీవెల బాబు, దిరిశాల సత్యనారాయణ, సామినేని రామ అప్పారావు, షేక్ ఆలీబాబా తదితరులు పాల్గొన్నారు.

## నూతన చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం

**తల్లాడ, మే 11, ప్రభాతహార్త**



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పునీత చిన్న తేరేజమ్మ దేవాలయ నిర్మాణానికి ఎక్కిరాల ప్రసాద్, వెంకట నర్సమ్మ ఇన్ఫా కంపెనీ అధినేత ఎక్కిరాల బజార్ శనివారం రూ. 2,00,116/-ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఆఫ్ ఖమ్మం డిడి. సగలి ప్రకాష్, చర్చి ప్రొవిన్సియల్ సుపిరియర్ హైద్రాబాద్‌కు చెందిన పసల జోజప్ప, చర్చి విచారణ గురువు రెవ. ఫాదర్ సిహెచ్. కిరణ్‌కుమార్, గ్రామ పెద్దలు తదితరులు ఎక్కిరాల బజార్‌ను ఘనంగా సన్మానించారు.

# బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం

-అందుకే తిప్పికొట్టాం

-పిడియా ఎన్‌కౌంటర్

మృతదేహాల గుర్తింపు

-వివరాలు వెల్లడించిన ఛత్తీస్‌గఢ్

పోలీసు ఉన్నతాధికారులు







చర్ల, ప్రభాతవార్త :

దండకారణ్యంలోని పల్వనాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీప రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారథ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. మావోయిస్టులు ఏర్పాటు చేసిన డెన్ కూల్చి వేసినట్లు తెలిపారు. ట్వెల్ బోర్‌గన్ బిజిఎల్ లాంఛర్ కంట్రీమేడ్ రైఫిల్ మందుగుండి సామాగ్రి వాకిటాకీ డిటోనేటర్లు, వైర్లు, విప్లవ పుస్తకాలు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మృతిచెందిన మావోయిస్టుల వివరాలు వెల్లడించారు.

-మృతుల వివరాలు

1.ఓయం భద్రు, మిలటరీ ప్లాటూన్ రెండవ బెటాలియన్ సభ్యుడు (పీపీసీఎం) మల్లెపల్లి బాసగూడ పోలీసు స్టేషన్ పరిధి. ఇతనిపై రూ.8 లక్షల రివార్డు ఉంది. పూనెం కల్లు, మిలటరీ ప్లాటూన్ రెండవ బెటాలియన్ సభ్యుడు (పీపీసీఎం), మల్లెపల్లి బాసగూడ పోలీసు స్టేషన్ పరిధి, ఇతనిపై రూ.8లక్షల రివార్డు ఉంది. కుంజమ్ లక్నే, ఏసీఎం ఇతవర్, గంగలూరు ఏరియా కమిటీ, గంగలూరు పోలీసు స్టేషన్ పరిధి, ఇతనిపై రూ.5లక్షల రివార్డు ఉంది. కారం భీమా మిలటరీ ప్లాటూన్ రెండవ బెటాలియన్ సభ్యుడు (పీపీసీఎం), ఇతవర్ గంగలూరు పోలీసు స్టేషన్ పరిధి, ఇతనిపై రూ.5లక్షల రివార్డు. లకోమ్ సన్ను మిలటరీ ప్లాటూన్ పీడీయా ఆర్పీసీ సభ్యుడు, పిడియా, ఇతవర్ గంగలూరు పోలీసు స్టేషన్, ఇతనిపై రూ.2లక్షలు రివార్డు. అవలం సుఖరామ్ ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పిడియా, పిడియా గంగలూరు పోలీసు స్టేషన్ పరిధి, ఇతనిపై రూ.2లక్షల రివార్డు. కుంజం చైతు మిలటరీ పీడియా ఆర్పీసీ సభ్యుడు, గంగలూరు పోలీసు స్టేషన్ పరిధి. దంతెవాడ రేంజ్ డీఐజీ రూ.20వేలు, బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ రూ.10వేలు రివార్డు. అవలం సన్ను భూమ్కాల్ ,మిలిషియా సభ్యుడు పిడియా ఆర్పీసీ (పార్టీ సభ్యుడు), పిడియా గంగలూరు పోలీసు స్టేషన్, దంతెవాడ రేంజ్ డీఐజీ రూ.20వేలు, బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ రూ.10వేలు, కుంజమ్ సునీత, మిలీషియా సభ్యుడు పిడియా ఆర్పీసీ (పార్టీ సభ్యుడు, గంగలూరు పోలీసు స్టేషన్ పరిధి, బీజాపూర్‌లోని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ద్వారా రూ.10వేల రివార్డు. బర్సే జాంగే మిలీషియా సభ్యుడు పిడియా ఆర్పీసీ (పార్టీ సభ్యుడు), ఇతవర్, గంగలూరు పోలీసు స్టేషన్, ఇతనిపై బీజాపూర్‌లోని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ద్వారా రూ.10వేలు రివార్డు ఉంది. ఓయాం భీమా మిలీషియా సభ్యుడు పీడీయా ఆర్పీసీ (పార్టీ సభ్యుడు), పిడియా, గంగలూరు, పోలీసు స్టేషన్, బీజాపూర్‌లోని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ద్వారా రూ.10వేలు ఇతనిపై రివార్డు ఉంది. తమో దుల, మిలీషియా సభ్యుడు పిడియా ఆర్సీసీ (పార్టీ సభ్యుడు), పిడియా గంగలూరు పోలీసు స్టేషన్, బీజాపూర్‌లోని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ద్వారా రూ.10వేలు ఇతనిపై రివార్డు ఉంది.

# ఎన్నికల ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

కౌంటింగ్ కేంద్రాల పనులను తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్

ఖమ్మం ప్రభాతవార్త:

ఎన్నికల ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. శనివారం రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న ఖమ్మం,పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, అన్ని సెగ్మెంట్ల రిసిప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో సెక్టార్లు, పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి టేబుళ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి తీసుకునే అప్పగించే సందర్భాల్లో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఏ సెగ్మెంట్‌కు సంబంధించి ఆయా సెగ్మెంట్‌కు కేటాయించిన ప్రదేశంలో సులభంగా వెళ్లేలా ఆయా సెగ్మెంట్‌లకు కేటాయించిన కలర్‌కోడ్ అనుసరించేలా చూడాలన్నారు. బస్సుల రాకపోకలు ఇబ్బందులు తలెత్తకుండా కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పనులన్నీ ఆదివారం ఉదయం 6గంటలలోపు పూర్తయ్యేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్.స్వామి, ఆర్‌అండ్‌బి ఏఇఇ విశ్వనాథ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం ప్రిన్సిపల్ ఛీఫ్ ఇంజనీర్ కే.రామకృష్ణ ఐఆర్ఎస్, ఛీఫ్ కకన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు డా.సీ.సువర్ణ ఐఎఫ్ఎస్‌లు దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని దేవస్థానం అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా శ్రీస్వామి వారి పట్టువస్త్రాలు, మహాలడ్డూ ప్రసాదం, కళ్యాణ అక్షింతలు వితరణ గావించారు.

# వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాలు

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధిని పెంపొందించుట కొరకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించడం జరగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శనివారం ఐటిడిఏ పీఎంఆర్‌సీ భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 73 ఆశ్రమ పాఠశాలలు, 21 వసతి గృహాలకు సరఫరా చేసే 4వేల సీలింగ్ ఫ్యాన్స్, 4 వేల ట్యూబ్ లైట్లు, ఇతర వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పాఠశాలలు ప్రారంభించే నాటికి అన్ని పాఠశాలల్లో వసతి గృహాలలో మైనర్ రిపేర్లు, ప్యాచ్ వర్కులు, వాష్ రూమ్, టాయిలెట్లు, ఫ్లోరింగ్ రిపేర్లు పనులు జరుగుతున్నాయని, అలాగే ఫ్యాన్‌లు, ట్యూబ్ లైట్లు కరెంటు సంబంధించిన ప్రతి పని పూర్తి కావాలని, గిరిజన సంక్షేమ శాఖ ఎడ్యుకేషన్ ఇన్సిట్యూట్‌లో ఒకే రకంగా ఉండడానికి ఏటిడబ్ల్యూవో పరిధిలోని పాఠశాలల్లో సరఫరా చేయడానికి ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సంబంధిత పీఎంఆర్‌సీ అధికారుల ద్వారా పాఠశాలలకు, వసతి గృహాలకు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఎంతవరకు అవసరం ఉన్నవి హెచ్‌ఎం, వార్డెన్‌ల ద్వారా తెలుసుకుని ఏ పాఠశాలలకు ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు పంపిస్తున్నారో తప్పనిసరిగా ఆ పాఠశాల వసతి గృహం పేర్లు ఇచ్చి పైన వ్రాయించాలని, అలాగే ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు వారంటీ కార్డు ఇచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్ హెచ్‌ఎంలతో రసీదు తీసుకోవాలని అన్నారు. సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌లు వస్తువులడు పాడు కాకుండా చూడాల్సిన బాధ్యత హెచ్‌ఎం, వార్డెన్‌లపై ఉందని ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, డీఈ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# పినపాకలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు

- ప్రత్యేక కేంద్ర బలగాలతో బందోబస్తు

- ఎన్నికల విధుల్లో 500 మంది పోలీసు సిబ్బంది

- సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా

- మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, మే 11 :

పినపాక నియోజకవర్గం లోక్‌సభ ఎన్నికల కోసం అత్యంత భద్రతా విధానం అమలు చేస్తున్నామని, ప్రత్యేక కేంద్ర బలగాలతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. ఈ నెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు కేటాయించి తరలించడం జరుగుతుందన్నారు. పినపాక నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంటుందన్నారు. పినపాక ఏజెన్సీలో మావోయిస్టు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పాటు ఏఆర్, సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కేంద్ర బలగాలతోపాటు 500 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని, ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా 500 మంది సిబ్బందితోపాటు కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలతోపాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో అదనపు బలగాల ద్వారా భారీ భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి మండలంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఉందని, ప్రతి రూట్‌లో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల విధుల్లో ఇతర డిపార్టుమెంట్లు, హోం గార్డులు, సివిల్ పోలీసులతోపాటు ఏడుగురు సీఐలు, 20 మంది ఎస్సైలు, 50 మంది ఏఎస్సైలు, ఒక్క డీఎస్పీ పర్యవేక్షణ చేయనున్నారు. 250పోలింగ్ కేంద్రాల పరిధిలో 30 రూట్లు ఉన్నాయని, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో 50 పోలింగ్ స్టేషన్లు, ఒక అతిసమస్యాత్మక పోలింగ్ స్టేషన్, మరో 199 సాధారణ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు క్రాస్ ఓటింగ్ భయం

**- మూడు గ్రూపులుగా చీలిన మిత్రపక్షం టీడీపీ**
**- కులాల వారీగా క్రాస్ అవుతున్న ఓట్లు**
**- డబ్బే ప్రధానంగా మారుతున్న సమీకరణలు**
**- ఖమ్మం పార్లమెంటు పరిధిలో వింత వైఖరి**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

రాజకీయంగా చైతన్యవంతమైన ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలు రాజకీయ పరిశీలకులకు సైతం అంతుచిక్కని విధంగా ఉన్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు మరో రెండు రోజుల్లో జరుగనున్న పోలింగ్‌లో భారీ స్థాయిలో ఓట్లు క్రాస్ అయ్యేలా పరిస్థితులు కనిపిస్తుండటంతో అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల ముఖ్య నేతలు క్రాస్ ఓటింగ్ భయంతో తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ మిత్రపక్షమైన టీడీపీ ఈ ఎన్నికల సాక్షిగా మూడు గ్రూపులుగా చీలిపోయింది. తలో పార్టీకి మద్దతిస్తూ విచిత్ర పొత్తులకు తెరలేపారు. ఎవరెటు వెళుతున్నారో తెలియక టీడీపీ క్యాడర్ అయోమయంలో పడింది. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని సత్తుపల్లి, వైరా, ఖమ్మం, మధిర, పాలేరు, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో టీడీపీ కార్యకర్తలు ఎవరెటు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా మరో పక్క ఉమ్మడి జిల్లాలో వివిధ కులాల వారీగా కూడా ఓట్లు క్రాస్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంటు పరిధిలో అధిక శాతం ఓట్లు కలిగి ఉన్న కమ్మం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అదే సామాజిక వర్గానికి చెందిన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు మద్దతుగా నిలుస్తారా...? లేక పార్టీలు తీసుకున్న స్టాండ్‌కు కట్టుబడి ఉంటారా తెలియాల్సి ఉంది. డబ్బే



ప్రధానంగా మారుతున్న సమీకరణల్లో భాగంగా ఎవరెవరు ఓటర్లకు ఎంత పంచుతారో దాన్ని బట్టి కూడా దాదాపు ఓట్లు క్రాస్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**- అందని తాయిలాలు -- నిరాశలో ఓటర్లు -**

సరిగ్గా ఐదు నెలల కిందట జరిగిన తెలంగాణ రాష్ట్రానికి జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒక్కో ఓటుకు రూ.2వేల నుండి రూ.5వేల వరకు పంచారు. ఇవిగాక కులాల వారీగా, గ్రామాల వారీగా మాంసం, మద్యం యదేచ్ఛగా పంపిణీ చేశారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో తాయిలాలు ఉంటాయని ఆశపడిన ఓటర్లకు తీవ్ర నిరాశ ఎదురైందన్న చర్చ జరుగుతోంది. జిల్లాలో ఎన్నికల సందర్భంగా ఎంత డబ్బు అయినా ఖర్చు చేస్తాడనే పేరున్న ఓ ప్రధాన పార్టీ నేత కేవలం ఓటుకు రూ.500లు మాత్రమే పంపిణీ చేయడం ఓటర్లను అసహనానికి గురి చేసింది. మరో రాజకీయ పార్టీ నేత కొన్ని నియోజకవర్గాల్లో 50 నుండి 60శాతం ఓటర్లకు మాత్రమే తాయిలాలు అందించడంతో ఓటర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం ఆసెంబ్లీ నియోజకవర్గంలో పదవులు పొంది, కోట్లాది రూపాయలు మూటగట్టిన నేతలు ఈ ఎన్నికల్లో కేవలం కంటి తుడుపుగా కార్యక్రమాల్లో పాల్గొనడం, ఆర్థిక విషయాల్లోనూ తమకు సంబంధం లేదని చేతులు పైకెత్తడంతో ఓటర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వైరా నియోజకవర్గంలో ఓ ప్రధాన పార్టీకి చెందిన నాయకుడు ఓటర్లను తమ పార్టీకి ఓటు వేసేలా ప్రయత్నం చేయకపోగా వచ్చిన పార్టీ పండును జేబులో నింపుకుని ఓటర్లకు బూతు పంచాంగం వినిపిస్తున్నాడు. ఇదే నియోజకవర్గంలో మరో ప్రధాన పార్టీ అభ్యర్థి స్థానికంగా నాయకులకు పంపిణీకి డబ్బులు పంపినా వారు తమ జేబులో వేసుకుని ఓటర్లకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. మధిర నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నాయకుల వైఖరి వింతగా ఉంది. ఒక్కడ ఓటర్లకు గ్రామాల్లో ఒక్కో చోట ఒకలా డబ్బులు పంపిణీ చేస్తూ ఓటర్లకు అయోమయానికి గురిచేస్తున్నారు. పాలేరు నియోజకవర్గ పరిస్థితిని పరిశీలిస్తే మొన్నటి వరకు అధికారపార్టీలో ఉండి కాంగ్రెస్‌లో చేరిన పాత కాంగ్రెస్ నాయకులకు కొత్త నాయకులకు డబ్బు పంపిణీలో పొరపచ్చాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో ప్రధాన నాయకులుగా ఉన్న నాలుగు మండలాలకు చెందిన నాయకులకు అవినీతి ముద్ర పడటంతో ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లు అడగడమే కాకుండా మొహం చాటేసి పరిస్థితి నెలకొంది. అశ్వారావుపేట నియోజకవర్గంలో దళితబంధు, గిరిజనబంధు, వివిధ సంక్షేమ పథకాలు ఇప్పిస్తామంటూ అమాయకుల నుండి డబ్బులు దండుకున్న నాయకులు ఓటర్లను కలిసేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఓటర్ల వద్దకు వెళితే అక్రమంగా వసూలు చేసిన సొమ్ములు తిరిగి ఇమ్మంటారన్న ఆందోళనతో ప్రజల్లోకి రావడానికి జంకుతున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. అక్కడ కొందరు బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులపై అవినీతి మరకలు ఆరడం లేదన్న ప్రచారం జరుగుతోంది. ఇక్కడి నియోజకవర్గంలోని మున్సిపల్ పరిధిలోని కార్పొరేటర్లు ఒక్క ఏడాదిలోనే మూడు విడతలుగా పార్టీలు మారి ఊసరవెల్లిలా రంగులు మార్చారు. ఈ నాయకులు పంచుతున్న డబ్బులను చూసి ఓటర్లు వీరిని అనుమానిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఇక్కడ బీఆర్ఎస్ పూర్తిగా చతికిలపడి పోగా కాంగ్రెస్ గ్రాఫ్ పెంచుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. పోలింగ్‌కు 24గంటల సమయమే మిగిలి ఉండటంతో పార్లమెంటు నియోజకవర్గాల్లో ఏర్పడిన విచిత్ర పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు టెన్షన్ నెలకొంది.

## ఎన్నికల విధి నిర్వహణలో అవగాహన

**అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు సూచనలు**

క్రైం ఖమ్మం, మే 11,ప్రభాతవార్త:

లోక్‌సభ ఎన్నికల బందోబస్తును సమర్ధ వంతంగా నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయాలని అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల బందోబస్తుకు సిద్దమై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఎన్నికల్లో విధి విధానాలపై ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చారు. నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో అదే విధంగా ఖమ్మం రూరల్ మండల పరిధిలోని టివిసి రెడ్డి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొని మాట్లాడుతూ ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల దగ్గర, పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జరగకుండా చూడాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన



వారు క్యూలైన్లలో ఉండే విధంగా చూడాలని అన్నారు. భద్రత కల్పించడం, శాంతి భద్రతలకు పరిరక్షించడం తప్ప పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇతర అంశాల్లో ప్రమేయం ఉండరాదన్నారు. ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటీ పాయింట్ పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లరాదన్నారు. ప్రతిపోలింగ్ కేంద్రం దగ్గర సరైన రక్షణ వ్యవస్థ ఉండాలని ఓటింగ్ కోసం జరిగే క్యూని ఖచ్చితంగా నియంత్రించాలన్నారు. ఈ సమావేశంలో ఏసిపి రమణమూర్తి, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, ట్రైనీ ఏఎస్పీ మౌనిక, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, సిఐ బాలకృష్ణ, రూరల్ సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన గ్రామంలో వైద్యఆరోగ్య శిబిరం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆదివాసీ గ్రామం వీరాపురం (జోడి చీలికలు)లో చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధులు (రక్తపోటు, చక్కెర వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించుట కొరకు 30 సంవత్సరాలపైబడిన వారికి వైద్య పరీక్షలు చేసి వ్యాధి నిర్ధాన కొరకు వారిని పీహెచ్‌సీ సత్యనారాయణపురం పంపించారు. ఒకరికి జ్వరం, 30 మందికి సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. ఐదుగురు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నీడలో పనిచేయాలని, లేనిచో వడదెబ్బకు శరీరం వేడెక్కి (నిర్జలీకరణ) డీహైడ్రేషన్ జరుగుతుందని వారికి వివరించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో సత్యనారాయణ, హెచ్‌ఈవో బాబురావు, హెల్త్ ప్రొవైడర్ పార్వతి, హెల్త్ అసిస్టెంట్ సమ్మక్క, ఆశా కార్యకర్త గంగమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త పావని పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

కార్పొరేషన్, మే11, ప్రభాతవార్త:

ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఖమ్మం పెవిలియన్‌గ్రౌండ్ వాకర్స్ ఆసోసియేషన్ సభ్యులు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్‌బాబు, ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ఓటరు అవగాహనలో భాగంగా ఓటరు చైతన్యం కొరకు ఈ నెల 13న పోలింగ్ విషయమై ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని ఎన్నికల పోలింగ్ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారు పాలకులుగా శాసనాలు చేస్తారని, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయని ఓటు వేయకుంటే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ భాస్కర్, హరిబాబు, శ్రీకాంత్, శ్రీనివాస్, సదానందం, వెంకటరెడ్డి, ఉపేందర్, సైలార్, జనార్ధన్, రమేష్, గోవర్ధన్ మొదలైన వారు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు

ఖమ్మం కల్చరల్, మే11, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా వీరనారి సావిత్రిబాయి పూలే మహిళ సంఘం ఆద్వర్యంలో శని వారం వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అడ్వకేట్ అంజలి మరియు ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ స్వాతిలు మాట్లాడుతూ ఆకాశాల్లో సగం అవనిలో సగం అయిన మహిళ కడుపులో నలుసుపడిన నాటి నుండి నవమోసాలు మోసి, ఎన్నో సంఘటనలను ఎదుర్కొని తన రక్త మాంసమును పంచి అమ్మ పునర్జన్మనెత్తుతూ బిడ్డకు జన్మనిస్తుంది. అలాగే మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని మగువను గౌరవించి చదివించి ఎదగనివ్వాలని కోరారు. మహిళ అలిగా అమ్మగా ఇల్లాలిగా ఉద్యోగిగా రాణిస్తున్న అమ్మను ఆనాథ ఆశ్రమాల్లో కాకుండా గౌరవంగా పూజించి ప్రేమించాలని అన్నారు. అడ్వకేట్ అంజనీ, ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ స్వాతి, కానిస్టేబుల్ లలిత, ఎసిబిఐ బ్యాంక్ అకౌంటెంట్ లలితకు పుష్పగుచ్చం అందజేస్తూ శాలువాలతో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళ సంఘం వారు సన్మానించడం జరిగింది. అనంతరం కేక్ కటింగ్‌తో మదర్స్‌డేని సెలబ్రేషన్ ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళ సంఘం అధ్యక్షురాలు పిఆర్‌దేవి, కోశాధికారి సిహెచ్ సత్యవతి, కె.అనంతలక్ష్మి, ఉపాధ్యక్షురాలు తిప్పర్తి రమ్య, కార్యదర్శులు ఇనుపనూరి నాగలక్ష్మి, జర్నలిస్టు మధుశ్రీ, కటకం వెంకటలక్ష్మి, బి.ఈశ్వరి, వరదాల లలిత, వెంకటరమణ, దేవకర్ణ, శ్రీలత, జర్నలిస్ట్ శ్రీదేవి, జియాన్సీ, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

రఘునాధపాలెం, మే 11, ప్రభాతవార్త:

అనారోగ్యంతో జీవితం విరక్తి చెంది ఓ వ్యక్తి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన రవి (38) నిండు జీవితాన్ని బలి తీసుకున్నాడు. 6 నెలలు క్రితం రెండు కళ్లు సరిగా కనిపించడం లేదు. హైదరాబాద్‌లో ఆపరేషన్ చేసినా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయినట్టు పేర్కొన్నారు. మృతుని భార్య సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంతా నిశ్శబ్దం...

- ముగిసిన ఎన్నికల ప్రచార పర్వం
- రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

*కొత్తగూడెం, మే 11 - ప్రభాతవార్త:*

"ప్రచార మోత... కళాబృందాల ప్రదర్శనలు... ఆటోలపై మైక్‌లు కట్టుకొని మా పార్టీ గుర్తుపై ఓటు వేయండి అంటూ ఉదయం నుంచి రాత్రి వరకు తిరిగే ప్రచార రధాలు ఇప్పుడు పక్కన పడ్డాయి... ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచే ప్రచారం ఆపివేయాల్సి ఉన్నందున శనివారం సాయంత్రం 4 గంటల నుంచి అంతా సైలెంట్ అయింది... నిశ్శబ్దం నెలకొంది..." ప్రచార పర్వం ముగియడంతో నాయకులు తమ కార్యకర్తలతో ఫోన్లలో మాట్లాడుకొని తమ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన వారంతా ఇప్పుడు ఆగిపోవాల్సి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికలకు మిగిలిన 24 గంటల సమయం అతి కీలకమైంది కావడంతో ఎలాగోలా ఓటర్లను తమవైపు ఆకర్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.



- ముగిసిన ఎన్నికల ప్రచార పర్వం

ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. ఇక ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సిందే మిగిలింది. అయితే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 4 గంటల నుంచి ఎన్నికలు ముగిసిన తర్వాత మరుసటి రోజు సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ఎక్కడైనా జనం గుమికూడినా, సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకున్నా, పార్టీలు, సమ్మేళనాలు పేరుతో కూడుకున్నా కానీ యాక్షన్ తీసుకునేందుకు పోలీసులు రంగం సిదనదం చేసుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది.

# పోలింగ్ సిబ్బంది తుదిదశ ర్యాండమైజేషన్ పూర్తి

## - జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

*కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:*

జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు తుది దశ ర్యాండమైజేషన్‌ను పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం ఐడీవోసీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ఖమ్మం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ డీ కోట్టే పరిశీలనలో ఎన్ఐసీ రూపొందించిన సాఫ్ట్‌వేర్ వినియోగిసూనత ఆన్‌లైన్ పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి



మాట్లాడుతూ... జిల్లాలో కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1105 పోలింగ్ కేంద్రాలకు గాను 1105 బృందాలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అధనంగా 200 మంది సిబ్బందిని కేటాయించామని అన్నారు. అదే విధంగా 225 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్, రంగ ప్రసాద్, ఎన్ఐసీ డీఐవో సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు

### నియోజకవర్గంలో 16 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తింపు
### 600 మంది కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో గట్టి భద్రత

## ప్రభాతవార్తతో ఏసిపి రఘు

*సత్తుపల్లి, మే 11, ప్రభాతవార్త:*

ఈనెల 13న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో నియోజకవర్గంలో పోలింగ్ జరిగే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఏసిపి అణిశెట్టి రఘు చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల గురించి తీసుకుంటున్న చర్యలను శనివారం ప్రభాతవార్తకు వివరించారు. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 2 లక్షల 43 వేల 943 మంది ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు గాను 294 పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులు మొత్తం 600 మందితో గట్టి బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గంలో 16 సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన 44 పోలింగ్ బూత్‌లలో గట్టి పోలీస్ భద్రతను ఏర్పా టు చేసినట్లు ఏసిపి రఘు తెలిపారు. ఓటర్లు మద్యం, డబ్బు వంటి ప్రలోబాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీసులు గట్టి భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

***600 మందితో గట్టి భద్రత :-*** సోమవారం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల కమిసన్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కల్లూరు ఏసిపి అణిశెట్టి రఘు ఆధ్వర్యంలో మరో ఏసిపి ఐదుగురు సీఐలు, 24 మంది ఎస్ఐలు, 439 కానిస్టేబుల్స్, 65 మంది హోంగార్డులు, నలుగురు మహిళా పోలీసులు, వీరితో పాటు 100 మంది కేంద్ర బలగాలతో గట్టి నిఘా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో రేజర్ల, చెన్నూరు, లింగాల, పెద కోరుకొండ తదితర 16 గ్రామాల్లో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించగా, ఈ గ్రామాల్లో ఏర్పాటు చేసిన 44పోలింగ్ బూత్‌ల్లో ప్రత్యేక పోలీస్ బలగాలను ఏర్పాటు చేసినట్లు ఏసిపి తెలిపారు. అలాగే నియోజకవర్గ సరిహద్దు అయిన ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో ఐదు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘా ముమ్మరం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల మూలంగా అటు ఆంధ్రా నుండి తెలంగాణ వైపు వచ్చే వాహనాలను, తెలంగాణ నుండి ఆంధ్రా వైపుకు వెళ్లేవాహనాలను మద్యం, డబ్బు తదితర అనుమతులు లేకుండా వచ్చే వాహనాలను తనిఖీలు చేసి స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు. ప్రభుత్వ వాహనాలు ప్రైవేటు వాహనాలతో పాటు పార్టీ నేతలు తదితర వారికి కూడా అన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరుగుతుందని ఏసిపి తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఎమ్మెల్యే సమక్షంలో పలు పార్టీలనుంచి చేరికలు



*చుంచుపల్లి, మే 11 - ప్రభాతవార్త:*

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో వివిధ పార్టీల నుంచి పలువురు సీపీఐలో చేరారు. మండలంలోని నందా తండా పంచాయతీ అంబేద్కర్ నగర్ నుంచి పలువురు పార్టీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గడ్డం మోహన్‌రావు, బూరుగు రాజేష్‌గాంధీ, శనగ వెంకట లక్ష్మణరావు, మీదిరి నాగరాజు, బండి జానకీరాం, మాలోత్ ప్రసాద్, మాలోత్ వినోద్‌తో పాటు మరో పది కుటుంబాలను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా రాంనగర్ ఏరియా 12వ వార్డు నుంచి పలువురు పార్టీలో చేరారు. మహ్మద్ ఖాసీం, ఖాజా, మహబూబ్ ఆలీ, మహ్మద్ సర్వర్ బాబా, మహ్మద్ ఖాయం, మహ్మద్ సలీంతో పాటు మరో 50 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, బూరుగు రాజేష్‌గాంధీ, శనగ వెంకట లక్ష్మణరావు, గెద్దాడ నగేష్, మాజీ కౌన్సిలర్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## రేపటి ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్

### - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

*కొత్తగూడెం కలెక్టరేట్, మే 11 - ప్రభాతవార్త:*



జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో శనివారం సాయంత్రం 4 గంటలకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. జిల్లాలో కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, భద్రాచలం,అశ్వారావుపేట నియోజకవర్గాల్లో 169 సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలనుగుర్తించినట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గా ల్లో ఉఏదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.

## లారీ ఢీ : యువకుడు దుర్మరణం

*కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:*

లారీ ఢీకొని యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం సంత సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.కొణిజర్ల మండలం రామనర్సయ్యనగర్ గ్రామానికి చెందిన యువకుడు తానంగి నర్సింహారావు (38) కూలీ పనుల నిమిత్తం కామేపల్లి మండలం తాళ్ళగూడెం లోని అత్తగారింటికి వచ్చి గత 5సంవత్సరాలుగా భార్యతో కలిసి ఇక్కడే నివాసం ఉంటున్నాడు.ఖమ్మంలోని పని నిమిత్తం మోటార్ సైకిల్‌పై వెలుతుండగా ఎదురుగా వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొంది.దీంతో అతని తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య నందిని స్దానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# సకాలంలో పోలింగ్ సిబ్బందిని చేరవేయాలి

- బస్సులపై సెక్టార్, పీఎస్ నెంబర్లు తప్పనిసరిగా రాయాలి
- ఈవీఎంలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- పినపాక ఏఆర్‌వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 11 :*

ఎటువంటి పొరపాట్లు లేకుండా సెక్టరల్ అధికారులు ఎన్నికల సామాగ్రిని సరిచూసుకొని పోలింగ్ స్టేషన్ల ప్రకారం రూట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని సకాలంలో చేరవేయాలని పినపాక ఏఆర్‌వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు తహశీల్దార్ కార్యాయలంలో పినపాక నియోజకవర్గ పోలింగ్ స్టేషన్ల సెక్టరల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంబంధిత సెక్టార్ల అధికారులు పోలీస్‌స్టేషన్ల వారీగా సిబ్బందిని జాగ్రత్తగా చేరవేయాలని అన్నారు. సెక్టార్లకు ఏర్పాటుచేసిన బస్సుల మీద సెక్టార్, పీఎస్‌ల నెంబర్లు తప్పనిసరిగా



వ్రాయాలన్నారు. ఎన్నికల సామాగ్రితోపాటు గ్లూకోస్-డీ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు. మారుమూల మండలాలు గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెంలకు సంబంధిచిన సెక్టార్ అధికారులు ముందుగానే పోలింగ్ సిబ్బందిని, ఎన్నికల సామాగ్రిని తీసుకొని వెళ్లాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం మాక్‌పోల్, మిషన్ పనిచేస్తున్నదీ, లేనిదీ చూసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల పరిసర గ్రామాలలో పార్టీలకు సంబంధించిన గుర్తులు ఏమీ ఉండకుండా చూడాలని అన్నారు. పోలింగ్ రోజు 2గంటలకు ఒకసారి స్త్రీలు, పురుషులకు సంబంధించిన పోలింగ్ సరళిని వేర్వేరుగా ఎలక్షన్ అధికారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితా ప్రకారం ఓటింగ్ సమయం పూర్తైన తర్వాతనే సామాగ్రి మొత్తం సర్దుకొని పోలీసుల రక్షణలో స్ట్రాంగ్‌రూమ్‌కు చేరవేయాలన్నారు. సంబంధిత సెక్టార్ అధికారుల వద్ద ఉన్న ఈవీఎం యంత్రాలను ఎట్టిపరిస్థితుల్లో వాహనంలో నుంచి బయటికి తీయవద్దని, పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తులకు గురైనప్పుడు మాత్రమే సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలను రీప్లేస్ చేయాలన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి కౌటింగ్ కేంద్రం, స్ట్రాంగ్‌రూమ్‌లకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రిసెప్షన్ కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన వరకు హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సంబంధిత సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్‌స్టేషన్లలో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసినదీ, లేనిదీ పోలింగ్ స్టేషన్లవారీగా పరిశీలించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ బూత్‌లలో పనిచేస్తున్న పీవోలు, ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది జాగ్రత్తగా తమకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతిఒక్కరు పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎలక్షన్ తహశీల్దార్ నాగరాజు, అగ్రికల్చర్ ఏడీ భాస్కర్, డీటీ ఆర్వోఎఫ్ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీయం పార్టీ నుంచి భీమవరపు వెంకట్‌రెడ్డి, చేగొండి శ్రీనివాస్‌లను బహిష్కరణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని చర్ల రోడ్డులో గల బండారు చంద్రరావుభవన్ (సీపీయం పార్టీ) కార్యాలయంలో శనివారం ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ .. భీమవరపు వెంకట్‌రెడ్డి పార్టీకి రాజీనామా లేఖను పార్టీ కార్యాలయానికి పంపినట్లు సోషల్ మీడియాలో పోస్టు చేయడం జరిగిందని, అటువంటి లేఖను పార్టీ కార్యాలయానికి వెంకట్‌రెడ్డి పంపలేదని అన్నారు. పార్టీ రాజకీయ విధానం నచ్చకపోతే కాంగ్రెస్ పార్టీలో ఎలా చేరారో ప్రజలు ఆలోచిస్తారని అన్నారు. అదే సమయంలో చేగొంటి శ్రీనివాస్‌ను కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారని, వీరు ఇరువురిని సీపీయం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ నుంచి బహిష్కరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యం.బీ.నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వీ.రామారావు, పీ.సతీష్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, భూపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మానం

*చర్ల, ప్రభాతవార్త :*



చర్లలలోని గురుదేవ్ విద్యాలయం నందు పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శనివారం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సన్మానించారు. మండల టాపర్‌గా నిలిచిన జీ.మహేశ్వరి, ద్వితీయ స్థానం సాధించిన సీ.హెచ్.జ్ఞానసాయితేజ, తృతీయ స్థానం సాధించిన జాహ్నవిలను జ్ఞాపికతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హెచ్‌జీవీ ప్రసాద్ మాట్లాడుతూ .. విద్యార్థులకు శుభాభినందనలతో పాటు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అకడమిక్ కో.ఆర్డినేటర్స్ ఎం.వీ.సుబ్రహ్మణ్యం, జీ.శ్రీనివాస్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెన్యూవల్ క్యాంపు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

నకిరిపేట, టేకులచెరువు, ఉప్పుసాక గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా క్రాప్‌లోన్ కస్టమర్లందరిని రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరారు. అదేవిదంగా రెన్యువల్ చేసుకుంటే వచ్చే ఉపయోగాల గురించి చేసుకోకపోతే వచ్చే నష్టాల గురించి అలాగే కొత్త లోన్‌ల గురించి కేవైసీ అప్డేషన్స్ బ్యాంకు ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి విషయాలు తెలియకపోయినా బూర్గంపహాడ్ బ్రాంచ్‌కు వచ్చి బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎం.సత్యనారాయణతో పాటు ఫీల్డ్ ఆఫీసర్ ఎఫ్ఓఎస్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, లకావత్ బాబు, బాలరాజు, వివో ఏ.శ్రీదేవి, నాగమణి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కస్టమర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అద్దంకి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన లక్ష్మీపురం గ్రామస్తులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డిని బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యువ నేతలు మర్యాదపూర్వద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవుల నాగార్జునరెడ్డి, దుగ్గు శ్రీనివాస్‌రెడ్డి, లోకిరెడ్డి వెంకట్ స్వాత్విక్‌రెడ్డి (బన్ను), సోము నీరాజ్‌రెడ్డి, పేరం సంజీవరెడ్డి, సోము నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు వితరణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

శ్రీగాయత్రి సేవా సంఘం, శ్రీరామాయణ పారాయణ సేవా సమితి (అమెరికా) వారి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని శ్రీసత్యసాయి మందిరంలో శనివారం నిరుపేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఆర్.కే.రామారావు, డీ.వీ.శంకర్‌రావు, తుమ్మా చంద్రశేఖర్, కొవ్వూరు సంతోష్, పామరాజు తిరుమలరావు, చిట్టే లలిత, శ్రీరామలింగయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్షన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి
- పినపాక ఎలక్షన్ పోలీస్‌సిబ్బంది సమావేశంలో మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 11 :*




ఈ నెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎలక్షన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు పినపాక నియోజకవర్గంలోని అన్ని పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధుల్లో 500మంది పోలీస్‌సిబ్బంది పాల్గొనడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ సమయంలో ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. తొలుత ఎలక్షన్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఎలక్షన్‌కు సబంధించిన నియమనిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. ఈ సమావేశంలో మణుగూరు, ఏడూళ్లబయ్యారం అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల మండలాల సీఐలు, ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారపర్వం

*అశ్వాపురం,మే11,ప్రభాతవార్త.*

రాష్ట్రవ్యాప్తంగా రేపు పార్లమెంటు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రానికి ఎన్నికల ప్రచారపర్వం ముగిసింది.ప్రజార రథాల మైకులు మూగబోయాయి.శనివారం సాయంత్రం నుండి 144సెక్షన్ అమలు చేయనున్నట్లు పోలీసులు ప్రకటించారు.ఓటర్లను ప్రభావితం చేయకుండా వుండేందుకు ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలను సీజ్ చేశారు.ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు జిల్లా విడిచి వెళ్ళాలని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతిపౌరుడు సహకరించాలని ఎన్నికల నిర్వహణ అధికారులు పోలీసులు కోరారు.

# తస్మాత్ జాగ్రత్త..







-అడుగడుగునా .. నిఘా
-పోలీసు వలయంలో మన్యం
-ప్రధాన రహదారుల వెంట తనిఖీలు
-రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు
-ముమ్మరంగా విస్తృత తనిఖీలు
-నేడు జరిగే వారపు సంత బంద్
-పార్లమెంట్ ఎన్నికల వేళ మరింత భద్రత
-సమస్యాత్మక ప్రాంతాలపై గట్టి నిఘా

**చర్ల, ప్రభాతవార్త :**
రెండవ దశ పార్లమెంట్ ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఏజెన్సీలో హై అలర్ట్ ప్రకటించారు. తెలంగాణ సరిహద్దులోని ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్‌లతో అలజడి నెలకొంది. శుక్రవారం ఉదయం పిడియా అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే .. వరుస ఎన్‌కౌంటర్లతో డైలమాలో పడ్డ మావోయిస్టులు సరిహద్దు ప్రాంతంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అలజడులు సృష్టించవచ్చన్న కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాల సమాచారం మేరకు పోలీసు శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యారు. ఎన్నికల సమయంలో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.

**-అడుగడుగునా నిఘా**

పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సరిహద్దు ప్రాంతంపై అడుగడుగునా నిఘా వేశారు. ప్రధాన రహదారుల వెంట పగలు, రాత్రి సమయంలో తనిఖీలు విస్తృతం చేశారు. రాత్రి సమయంలో గస్తీని ముమ్మరం చేశారు. ఇప్పటికే రెండు సార్లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు పోలీసు శాఖ భరోసా కల్పించింది. రాత్రి 10 గంటల తరువాత ప్రధాన రహదారుల్లో, దుకాణ సముదాయాలతో పాటు ప్రజలెవ్వరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

**-పోలీసుల వలయంలో మన్యం**

మన్యం ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతం నుంచి చర్లకు వచ్చే సరిహద్దు ప్రాంతాలను దిగ్భంధనం చేశారు. ఆ వైపుగా ఎవరిని రానీయకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం నిఘా పెట్టి సీసీ కెమెరాలలో మండల కేంద్రానికి వచ్చే వారిని నిశితంగా పరిశీలిస్తూ అనుమానితులపై ఆరా తీస్తున్నారు. మరోవైపు ఆదివారం జరిగే వారపు సంతను ముందస్తుగా బంద్ చేయించారు. వారపు సంత మాటున మావోయిస్టుల చొరబాటు జరిగే అవకాశం ఉండడంతో సంత బంద్ చేయాలని మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు. ఛత్తీస్‌ఘడ్‌లోని కొండపల్లి యాంపురం సంతకు వెళ్ళే చర్ల వ్యాపారులకు సంతలకు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీచేశారు.

**-రంగంలోకి డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు**

ఎన్నికల్లో ఎటువంటి అలజడులు జరగకుండా చూసేందుకు సమస్యాత్మక ప్రాంతాలలోని ప్రధాన రహదారులు ఎన్నికల కేంద్రాలను బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలచే విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారులలో ఉన్న కల్వర్టులను బేష్ చేసుకుని పలుమార్లు మావోయిస్టులు మందుపాతరలు అమర్చిన సందర్భాలు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో పెదముడిసిలేరు, చినముడిసిలేరు ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు పక్కన భారీ శక్తివంతమైన మందుపాతరను మావోయిస్టులు అమర్చారు. పోలీసులు ముందస్తుగానే గమనించి మందుపాతరను నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పింది. గత ఎన్నికల సమయంలో జరిగింది. మరలా పునరావృతం కాకుండా మరింత కట్టుదిట్టమైన భద్రతతో తనిఖీలు విస్తృతం చేశారు.

**-సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి ...**

రాష్ట్రంలోని అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు అయిన ఉంజుపల్లి, తిప్పాపురం పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఇప్పటికే పలుమార్లు సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటింగ్‌కు వచ్చే ఆదివాసీలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని వాహనాలు సైతం సమకూర్చాలని సూచించారు. భద్రతా పరంగానే ఇప్పటికే ఆ ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఐదేళ్ళ తరువాత జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు మన్యం ప్రాంతంలో సక్రమంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంది.

# జిల్లాలో 144 సెక్షన్ అమలు

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడి**



**కొత్తగూడెం క్రైం, మే 11 – ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శనివారం సాయంత్రం 4 గంటంల నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. జిల్లాలో బహిరంగ సభలు, రానయలీలు నిషేదం ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవరూ కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడరాదని అన్నారు. పోలింగ్ కేంద్రం నుంచి 100 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవరు లోనికి ప్రవేశించకూడదని, జిల్లాలో ప్రజలు ఈ విషయంపైన దృష్టి సారించి పోలీసు అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎవరైనా నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సీ విజిల్ యాప్ ద్వారా డయల్ 100కి ఫోన్ చేసి కానీ దగ్గరలోని పోలీసు అధికారులకు కానీ సమాచారం అందించాలని ప్రజలను కోరారు. జిల్లాలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని, ప్రజలంతా ఈ విషయాన్ని గమనించ తమ ఓటుహక్కును వినియోగించుకొని పోలింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకాంర 12 అంతర్‌రాష్ట్ర, 4 అంతర్‌జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని, అక్రమంగా నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మొత్తం 971 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో 146 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. వివిధ తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.1,33,18,381 నగదు, రూ.17.75.728 విలువ గల 2696 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300 విలువ గల 828 కేజీల గంజాయిని, రూ.11,74,500 విలువ చేసే బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి మొత్తం రూ.3,69,53,909 స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. మొత్తం 660 కేసుల్లో 1082 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని చెప్పారు.



# కన్నులపండువగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలు బహిష్కరిస్తున్న అచ్యుతాపురం గ్రామస్తులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బహిష్కరిస్తున్నట్లు శనివారం తెలిపారు. అచ్యుతాపురం గ్రామస్తులంతా సమావేశం ఏర్పాటు చేసుకుని ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మీనగరం నుంచి అచ్యుతాపురం వెళ్ళే రహదారి శిథిలావస్థకు చేరుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ధరఖాస్తులు బుట్టదాఖలయ్యాయని, ఎలక్షన్‌ల ముందు ఎన్నో హామీలతో గ్రామాలకు వచ్చే వివిధ పార్టీలు అధికారం చేపట్టిన తరువాత హామీలను అమలు పరచకుండా విస్మరించారని, ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్న రహదారి సౌకర్యం నిర్మించకపోవడం పట్ల గ్రామస్తులంతా ఏకమై ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామస్తులు ఎవ్వరూ ఓట్లు వేసే ప్రసక్తే లేదని, ఎన్నికలు బహిష్కరిస్తామని ముక్తకంఠంతో వారు తెలిపారు.

# పాఠశాలల పున:ప్రారంభం వరకు రిపేర్లు పూర్తిచేయాలి



**అశ్వాపురం,మే11,ప్రభాతవార్త.**

పాఠశాలల పున:ప్రారంభం వరకు మైనర్ రిపేర్లు ప్యాచ్ వర్క్ డ్యూయల్ డెస్క్ బల్లాల రిపేర్లు పూర్తి చేయాలని భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోడిగ రామారావును ఆదేశించారు.మండలపరిధిలోని గొందిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆశ్రమ పాఠశాలలోని టాయ్‌లెట్లు వాష్‌రూమ్‌లు డార్మెటరీ తరగతి గదులు పరిశీలించారు.పాఠశాలలకు సెలవు ప్రకటించినప్పటినుండి పాఠశాలను తరగతి గదులను శుభ్రపరచకుండా వుండటంతో ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల ప్రత్యేక అధికారులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలకు సంబంధించిన ప్యాచ్ వర్క్‌లు మైనర్ రిపేర్లు అన్ని తరగతి గదులలో డైనింగ్ హాలులో గాలి వెలుతురు సక్రమంగా వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ఆశ్రమ పాఠశాలలోకి క్రిమి కీటకాలు చేరకుండా వుండేందుకు కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు.డార్మెటరీ తరగతి గదులకు అల్ఫాబెట్ ప్రకారం నెంబర్లు వేయాలని,విద్యార్థులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు ఒక ఫ్యాన్ తప్పనిసరిగా వుండాలని తెలిపారు.కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ వేరువేరుగా వుండాలని లైట్లు ఫ్యాన్లు అమర్చేపనులు ఈ నెల 15నుండి చేపట్టి 20నాటికి పూర్తి చేయాలన్నారు.విద్యార్థులు నేలపై పడుకోకుండా డబుల్ కాట్ మంచాలను కట్‌చేయించి ప్రతి విద్యార్థి బెడ్‌పై పడుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు.టాయ్‌లెట్లు వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా వుంచాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా వుంచాలని అన్నారు.డ్రైనేజీలో మురికినీరు నిల్వ వుండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని తెలిపారు.విద్యార్థులు పాఠశాలకు రాగానే వారు ఇంటిని మరచిపోయేలా సౌకర్యాలు వుండాలని,విద్యార్థుల విద్యకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని నేను మరల పాఠశాలను సందర్శించేనాటికి పనులన్నీ పూర్తి కావాలని,అశ్రద్ధ వహిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు చేపడతానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిటిఆర్‌ఓఎఫ్ ఆర్ శ్రీనివాస్ అగ్రికల్చరల్ ఎడి భాస్కరన్ పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు





**కామేపల్లి, మే 11 ప్రభాతవార్త :**

లోక్‌సభ ఎన్నికలకు పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిన్నట్లు సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శనివారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ కవాతు నిర్వహించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ముందు జాగ్రత్త చర్యగా అతి సమస్యత్మాక గ్రామమైన పండితాపురంలో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మండల వ్యాప్తంగా 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 13సాయంత్రం 6గంటల వరకు ఏలాంటి సభలు,సమావేశాలు, ర్యాలీలు, డీజేలతో ఊరేగింపులు,ధర్నాలు, గుంపులుగా ఉండటానికి అనుమతి లేదన్నారు.సమస్యాత్మక గ్రామలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పోలింగ్ కేంద్రానికి 200ల మీటర్ల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితంలో వెలుగులు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

మరణాంతరం మట్టిలో వృథాగా పోయే శరీర అవయవాలను మరొకరికి ధాన్యం చేయడం గొప్ప విషయమని, నేత్రదానంతో మరో ఇద్దరి జీవితంలో వెలుగులు నిండుతాయని పలువురు వక్తలు అన్నారు. యైటింకక్లయిన్‌కాలనీకి చెందిన ఆడేపు కాత్యాయని ఇటీవల అకాల మరణం చెందింది. ఆమె నేత్రాలను దానం చేస్తే ఇద్దరి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులను మృతురాలి మేనమామ అయిన రామగుండం పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచి సిఐ కూచన శ్రీనివాస రావు స్పందించి, కుటుంబ సభ్యులను ఒప్పించారు. దీంతో ఆమె నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్‌కు దానం చేయగా, శుక్రవారం వారి నివాసంలో సంస్మరణ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా నేత్రదాతకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం నేత్రదాత తల్లిదండ్రులు ఆడేపు సురేష్ మమతను సదాశయ ఫౌండేషన్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానంపై ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు మారెల్లి రాజిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, అనంత రాములు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెఎస్.వాసు ఉన్నారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబాన్ని ఓసిపి 3 పిఓ రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులు వైవి రావు, కోట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రాజమహేందర్ రెడ్డి, దబ్బెట శంకర్ తదితరులున్నారు.

## మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు




**మణుగూరు, ప్రభాతవార్త, మే 11 :**

ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండల కేంద్రంలో మహిళల కోసం ప్రత్యేకంగా రెండు మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రం (140వ పోలింగ్ స్టేషన్) మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు 900మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 431మంది పురుషులు, 468మంది మహిళా ఓటర్లు, ఒక థర్డ్ జండర్ ఓటరు ఉన్నారు. మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రం (121వ పోలింగ్ కేంద్రం) మణుగూరు స్త్రీశక్తి భవన్‌లో 864మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 430మంది పురుషులు, 434మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మహిళల ఓటింగ్‌శాతాన్ని పెంచడమే ధ్యేయంగా ఎన్నికల సంఘం మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేస్తుండగా.. అందులో భాగంగా మహిళలను ఆకట్టుకునేలా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి అందంగా తీర్చిదిద్దారు. పినపాక నియోజకవర్గంలో మొత్తం 2,03,790 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,03,899 మంది మహిళా ఓటర్లు ఉండగా.. పరుషులు 99,886 మంది, మరో 5మంది థర్డ్‌జండర్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 250 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. సుమారు 1300మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించనున్నారు.

## నర్సులకు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, మే 11 :**

అంతర్జాతీయ నర్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్‌నర్సులను ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యురాలు సమ్మక్క, నాయకులు ఇజ్రాయిల్, పాండురంగయ్య, పద్ధం శ్రీను, వినయ్, రేవన్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి జారె మిత్రుడి సహాయం



**దమ్మపేట, మే 11 ప్రభాతవార్త:**

ప్లేట్‌లైట్స్ పడిపోయి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ వెళ్ళిన మండలానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు ఆయన మిత్రుడు మెరుగైన చికిత్స కోసం ఏర్పాట్లు చేశారు. మండల పరిధిలోని బాలరాజుగూడెం గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు కల్లూరి వెంకటేశ్వర్లుకు ప్లేట్‌లైట్స్ పడిపోవడంతో అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ వైద్యశాలకు వెళ్ళారు. ఈక్రమంలో జారె ఆదేశాల మేరకు ఆయన మిత్రుడు డాక్టర్ పెంకె విజయ్‌బాబు బ్లడ్ బ్యాంక్ నుండి బ్లడ్ ఏర్పాటు చేసి చికిత్స కోసం అవసరమైన ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు.

## 18న వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు

**దమ్మపేట, మే 11 ప్రభాతవార్త:**

దమ్మపేట, మందలపల్లి గ్రామాల మధ్య గల శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో ఈనెల 18న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్యవైశ్యులు ఇంటి ఆడపడుచు, ఇలవేల్పుగా పూజించే వాసవి మాత జన్మదినం సందర్భంగా ఉదయం కలశస్థాపన, పంచామృతాభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, ప్రత్యేక పూజలతో పాటు మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. మద్యాహ్నం అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు కావున ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని దమ్మపేట పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ సభ్యులు కోరారు.

## రామాలయం ఏఈవో సస్పెన్షన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్ సస్పెండ్ అయ్యారు. ఏఈవోను సస్పెండ్ చేస్తూ రామాలయం ఈవో రమాదేవి శనివారం ఉత్తర్వులు విడుదల చేసినట్లు తెలిసింది. ఒక సత్రం నిర్మాణం విషయంలో ఒక ప్రైవేటు సంస్థ నుంచి సొమ్ములు వసూలు చేశారన్న ఆరోపణలపై గతంలో దేవాదాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. పత్రికలలో కూడా దీనిపై అనేక కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో విచారణ అనంతరం భద్రాచలం రామాలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్‌ను ఆలయ ఈవో రమాదేవి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. దేవస్థానం నుంచి మాత్రం సంబంధించి అధికారిక ప్రకటన వెలువడలేదు. పూర్తి స్థాయి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రశాంత ఎన్నికలకు భద్రత

**రుద్రంగి, మే 11, ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలోని కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నామని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలతో గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి పోలీస్ కవాతు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారిగా నిఘా, పర్యవేక్షణ ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.